TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్ | తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 29 | ఆదివారం 24 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# యాదగిరిగుట్టలో సీఎం
# రేవంత్ రెడ్డి..



- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- టెంపుల్ సిటీలో వేద పాఠశాలకు శంకుస్థాపన
- అనంతరం నరసింహున్ని దర్శించుకున్న సీఎం

2 లో..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం యాదగిరిగుట్టలో పర్యటించారు. ఉదయం 8:50 నిమిషాలకు హెలికాప్టర్లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎంరేవంత్ రెడ్డికి, మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కి ప్రభుత్వ విప్ ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నేరుగా టెంపుల్ సిటీలో 43 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వేద పాఠశాల పనులకు కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతితో కలిసి సీఎం భూమి పూజ నిర్వహించారు. 100 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కూడా ఆయన అక్కడే శంకుస్థాపన చేశారు.





2

## 19వ రోజ్‌గార్ మేళా..

### మోదీ చేతుల మీదుగా
## 51వేల మందికి నియామక పత్రాలు


నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని కేంద్రం మరోసారి భారీఎత్తున నిర్వహించింది. దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో శనివారం ఈ కార్యక్రమం ఏకకాలంలో జరిగిం ది. 19వ రోజ్‌గార్ మేళా సందర్భంగా.. కొత్తగా ఎంపికైన 51వేల మంది అభ్యర్థులకు ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా నియామక పత్రాలు అందజేశారు. యువత సాధికారత, ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మోదీ స్పష్టం చేశారు. ఈ నియామకాలు కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని ఆయా విభాగాల్లో జరిగాయి.

### ఎనిమిది రోజుల వ్యవధిలోనే
## మూడు సార్లు ధరలు పెంచారు

- అధిక ధరలతో దేశ ప్రజలను బీజేపీ ప్రభుత్వం దోచుకుంటోంది
- ఇది ప్రజలను నిర్దాక్షిణ్యంగా దోచుకోవడమే
- ఈ దోపిడీ ద్వారా వస్తున్న సొమ్ము ఎవరికి చేరుతోంది?
- మోదీ ప్రభుత్వంలో నాయకత్వ సంక్షోభం
- పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి మోదీ ప్రభుత్వం దోచుకుంటోంది
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

2లో

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను మరోసారి పెంచడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎనిమిది రోజుల వ్యవధిలోనే మూడు సార్లు ధరలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ధరలతో దేశ ప్రజలను బీజేపీ ప్రభుత్వం దోచుకుంటోందని ఆరోపించారు.



### యువతకు మంచి
## భవిష్యత్తు ఇవ్వొద్దా..

### బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పొలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పొలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. 2



### వికసిత భారత్ లక్ష్యంలో యువతదే
## కీలక పాత్ర: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. 2



## కాక్‌రోచ్ జనతా పార్టీ వెబ్‌సైట్ తొలగింపు..

2






### మోదీ ప్రభుత్వం రూ.1,047 లక్షల కోట్ల
## అప్పులు చేసింది: జగ్గారెడ్డి..

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసమైనా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ఏపీ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

2



## బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు.. మంత్రి పొంగులేటి సెటైర్లు

2

మాజీమంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఫ్యూచర్ సిటీని ఆపేస్తామంటూ హరీశ్‌రావు ఎలా మాట్లాడుతు న్నారని ప్రశ్నించారు.



# 19వ రోజ్‌గార్ మేళా.. మోదీ చేతుల మీదుగా 51వేల మందికి నియామక పత్రాలు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని కేంద్రం మరోసారి భారీఎత్తున నిర్వహించింది. దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో శనివారం ఈ కార్యక్రమం ఏకకాలంలో జరిగిం ది. 19వ రోజ్‌గార్ మేళా సందర్భంగా.. కొత్తగా ఎంపికైన 51వేల మంది అభ్యర్థులకు ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా నియామక పత్రాలు అందజేశారు. యువత సాధికారత, ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మోదీ స్పష్టం చేశారు. ఈ నియామకాలు కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని ఆయా విభాగాల్లో జరిగాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన అభ్యర్థులు విధులు నిర్వహించనున్నారు. ప్రభుత్వ సేవల్లోకి అడుగుపెడుతున్న యువత దేశ అభివృద్ధిలో కీలక భాగస్వాములవుతారని ప్రధాని పేర్కొన్నారు. 'భారతదేశం ప్రపంచ సాంకేతిక రంగంలో వేగంగా ఎదుగుతోంది. నైపుణ్యాలు కలిగిన యువతకు దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ విస్తృత అవకాశాలు లభిస్తున్నాయి. రైల్వే, బ్యాంకింగ్, రక్షణ, ఆరోగ్యం, విద్య తదితర రంగాల్లో కొత్త బాధ్యతలు చేపట్టనున్న యువత వికసిత భారత్ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తోంది' అని యువతను ఉద్దేశించి ప్రసంగించారు మోదీ.కాగా.. 2022లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించింది కేంద్రం. దీని ద్వారా ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయడం సహా ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు 12 లక్షల నియామకాలు చేపట్టినట్టు కేంద్రం వెల్లడించింది.

# ఎనిమిది రోజుల వ్యవధిలోనే మూడు సార్లు ధరలు పెంచారు

అధిక ధరలతో దేశ ప్రజలను బీజేపీ ప్రభుత్వం దోచుకుంటోంది

ఇది ప్రజలను నిర్దాక్షిణ్యంగా దోచుకోవడమే

ఈ దోపిడీ ద్వారా వస్తున్న సొమ్ము ఎవరికి చేరుతోంది?

మోదీ ప్రభుత్వంలో నాయకత్వ సంక్షోభం

పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి మోదీ ప్రభుత్వం దోచుకుంటోంది

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను మరోసారి పెంచడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎనిమిది రోజుల వ్యవధిలోనే మూడు సార్లు ధరలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ధరలతో దేశ ప్రజలను బీజేపీ ప్రభుత్వం దోచుకుంటోందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్‌పై రోజువారీగా రూ.1,000 కోట్ల పన్నులను కేంద్రం విధిస్తోందని.. అయినా మోదీ ప్రభుత్వానికి అత్యాశ తీరలేదని ఖర్గే విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ.. ఆ ప్రయోజనాలను దేశ ప్రజలకు అందించలేదని ఖర్గే నిప్పులు చెరిగారు. ఇది ప్రజలను నిర్దాక్షిణ్యంగా దోచుకోవడమేనని మండిపడ్డారు. సంక్షోభం వచ్చినప్పుడు ఎన్నికల ప్రచారంలో బీజేపీ మునిగిపోయిందని, ఆ తర్వాత ఇప్పుడు త్యాగం గొప్పతనం గురించి చెబుతోందని ఆయన విమర్శించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ఇంధన ధరలు అత్యంత తక్కువగా ఉన్నాయని కమలం పార్టీ నేతలు చెబుతున్నారని ఖర్గే ఆగ్రహించారు. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత అంతా బాగానే ఉందని భారతీయులకు ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారని అన్నారు. కానీ అదే సమయంలో ఇతర దేశాలు తమ పౌరులకు చురుకుగా సహాయాన్ని అందించాయని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ఇంధనంపై ఇటలీ ఎక్సైజ్ సుంకాలను తగ్గించి పౌరులకు ఉపశమనం కలిగించిందని చెప్పారు. ఆస్ట్రేలియాలో ఎక్సైజ్ సుంకం తగ్గించడంతో పెట్రోల్ ధరలు లీటరుకు సుమారు రూ.17 తగ్గాయని ఆయన తెలిపారు. చమురుపై జర్మనీ పన్నులు తగ్గించడంతో ఇంధన ధరలు లీటరుకు రూ.17 నుంచి రూ.19 వరకు తగ్గిపోయాయని వెల్లడించారు. అలాగే యూకేలో ప్రతి ఇంటికీ చమురు సంబంధిత ఆర్థిక సహాయంగా ప్రభుత్వం 100 పౌండ్లు అందించడంతో పాటు ఇంధనం, విద్యుత్ రెండింటిపైనా పన్నులను తగ్గించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఐర్లాండ్ 250 మిలియన్ యూరోలను సాయం కింద ప్రజలకు అందించిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు తెలిపారు. దీంతో పెట్రోల్ ధర లీటరుకు సుమారు 0.15 యూరోలు, డీజిల్ ధర లీటరుకు 0.20 యూరోలు తగ్గాయని చెప్పారు. మన దేశంలో మాత్రం రేట్లు పెంచుతూ దోపిడీ చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దోపిడీ ద్వారా వస్తున్న సొమ్ము ఎవరికి చేరుతోంది? అంటూ ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వంలో నాయకత్వ సంక్షోభం చాలా స్పష్టంగా కనిపిస్తోందని, ఈ విషయాన్ని ఇప్పుడు 140 కోట్ల మంది భారతీయులు గ్రహించారని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు.

# కాక్‌రోచ్ జనతా పార్టీ వెబ్‌సైట్ తొలగింపు..

కేంద్రంపై అభిజీత్ దీప్కే మండిపాటు..

యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ఫేమస్ సోషల్ మీడియా పేజీ 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ – జజీూ) కి మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఎక్స్ అకౌంట్ నిలిపివేత, ఇన్‌స్టాగ్రామ్ హ్యాకింగ్ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు పార్టీ అధికారిక వెబ్‌సైట్ కూడా పనిచేయడం ఆగిపోయింది. ఈ ఘటనపై స్పందించిన పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ప్రభుత్వం కాక్‌రోచ్‌లకు ఎందుకు భయపడుతోంది? ఇది నియంతృత్వ ధోరణి' అంటూ సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు. అలాగే 'కాక్‌రోచ్‌లు ఎప్పుడూ చావవు' అంటూ కొత్త ప్లాట్‌ఫామ్‌పై పని చేస్తున్నామని తెలిపారు. తమను అణచివేసే కుట్ర జరుగుతోందని అభిజిత్ దిప్కే ఆరోపణలు చేశారు. 'కాక్రోచ్ జనతా పార్టీ' ఒక సోషల్ మీడియా ఉద్యమంగా ప్రారంభమైంది. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, పరీక్షల లీకులు, యువత సమస్యలపై సెటైరికల్ పోస్టులతో ఈ ఉద్యమం తక్కువ సమయంలోనే భారీ ఫాలోయింగ్ సంపాదించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో కోట్లాది మంది ఫాలోవర్లు రావడంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇటీవల పార్టీ ఎక్స్ అకౌంట్‌ను ఇండియాలో నిలిపివేయడం, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ అయిందని ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. ఈ పరిణామాలపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వస్తున్నాయి. కొందరు దీన్ని భావ ప్రకటన స్వేచ్ఛపై దాడిగా విమర్శిస్తుండగా, మరికొందరు ఇది కేవలం వైరల్ రాజకీయ వ్యంగ్య ప్రచారమేనని అభిప్రాయపడుతున్నారు.




# యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి..

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

టెంపుల్ సిటీ లో వేద పాఠశాలకు శంకుస్థాపన

అనంతరం నరసింహున్ని దర్శించుకున్న సీఎం

యాదగిరిగుట్ట : అన్వేషనేత్రం ప్రతినిధి







తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం యాదగిరిగుట్టలో పర్యటించారు. ఉదయం 8:50 నిమిషాలకు హెలికాప్టర్లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎంరేవంత్ రెడ్డికి, మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కి ప్రభుత్వ విప్ ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నేరుగా టెంపుల్ సిటీలో 43 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వేద పాఠశాల పనులకు కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతితో కలిసి సీఎం భూమి పూజ నిర్వహించారు. 100 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కూడా ఆయన అక్కడే శంకుస్థాపన చేశారు. అనంతరం యాదగిరి కొండపైకి చేరుకున్న సీఎంకి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వయంభులను దర్శనం చేసుకున్న అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేపట్టారు. దేవస్థానం ఈవో భవాని ప్రసాద్ ధర్మకర్త నర్సింహమూర్తిలు సీఎంకి మంత్రులకు స్వామి వారి జ్ఞాపికను ప్రసాదాలను అందజేశారు. దర్శన అనంతరంలో సీఎం హైదరాబాద్ కు వెళ్లారు.

# యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా..

బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలా? వద్దా? హరీశ్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తీర్ణం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపట్టారు.

# మోదీ ప్రభుత్వం రూ.1,047 లక్షల కోట్ల అప్పులు చేసింది: జగ్గారెడ్డి..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసమైనా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ఏపీ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆలోచన చేయాలని.. ఓటు ఎవరికో వేసి దేవుడిని ఏదో అడిగితే ఎవరూ ఏం చేయలేరని అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీకి ప్రత్యేక హోదా సహా పలు అంశాలపై స్పందించారు.తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 'భక్తి అంటే నాది.. నేను రియల్ ఎస్టేట్‌లో సంపాదించిన డబ్బులతో సీతారాముల కల్యాణం చేస్తాను. తెలంగాణలో ఒక్క బీజేపీ నేత అయినా నాలాగా చేస్తారా?. రాములవారి కల్యాణం చేసి నేనెప్పుడైనా ఓట్లు అడిగానా?. ఛత్రపతి శివాజీకి లేని మతం మీకెందుకు?. శివాజీ దగ్గర ముస్లింలు మంత్రులుగా పనిచేశారు. బీజేపీ నేతలు చదువుకోవాలి. ఆ పార్టీ వాళ్లు మాట్లాడితే హిందువులు అంటారు. రాజ్యాంగాన్ని తీసేసే కుట్ర బీజేపీ చేస్తోంది. రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పాటుపడుతున్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# వికసిత భారత్ లక్ష్యంలో యువతదే కీలక పాత్ర: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు.

### స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు శిక్షణ..

స్టార్టప్స్, యూనికార్న్లు వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా౹ూ×, ×శీ వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.

### అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్...

భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

# బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు.. మంత్రి పొంగులేటి సెటైర్లు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీమంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఫ్యూచర్ సిటీని ఆపేస్తామంటూ హరీశ్‌రావు ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పొంగులేటి పోస్టు పెట్టారు. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ భూములపై అమెరికాలో ఎవరికైనా ఒప్పందాలు చేసుకున్నా రా..? అంటూ నిలదీశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క మెట్రోస్టేషన్ కూడా ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా కొత్త నగరాన్ని నిర్మిస్తోందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబం ఫాంహౌస్‌లు కట్టుకుందని.. కానీ తాము రాష్ట్ర భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ కడుతున్నామని ఉద్ఘాటించారు. మూసీప్రక్షాళన, లగచర్ల ఇండస్ట్రీస్‌కు బీఆర్ఎస్ నేతలు అడ్డుపడ్డారని ఆగ్రహించారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పతనమవుతున్న నైతిక విలువలు



ప్రజలు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. రాజ్యం బాగుంటేనే ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉంటారు. ఇలా రాజ్యం, ప్రజలు విడదీయని బంధంగా చూస్తాం. మానవాళికి నాగరికతను అందించి, మనిషి మానసిక ఎదుగుదలతో పాటుగా, తోటివారితో నెరిపే సంబంధ బాంధవ్యాలు ఎలా ఉండాలో గొప్పగా చాటిచెప్పిన సంస్కృతి మనది. ఇలా ప్రపంచంలోనే ఎన్నో ప్రత్యేకతలకు నెలవు అయిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరొందుతున్న మన భారతదేశంలోనే బాలికలకు రక్షణ కరువైంది అని చెప్పడానికి మనస్సు అంగీకరించడం లేదు కానీ అదే నిజం. అందుకు దేశంలో బాలికలపై రోజురోజుకు పెరుగుతున్న అత్యాచార సంఘటనలే నిదర్శనం. పిల్లలు, పెద్దలు ఎవరిని నమ్మాలి, ఎవరిని నమ్మకూడదు అనే సందిగ్ధ పరిస్థితి నేడు మన సమాజంలో కనబడుతోంది. అలాగే సంఘంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టేది మన వ్యక్తిత్వమే అని మరువకూడదు. అది మన ఆలోచనలు, ప్రవర్తన, నైతిక విలువలతో ముడిపడి ఉంటుంది. వ్యక్తిత్వం ఇతరులతో ఎలా మసలుకోవాలో, ఎలాంటి సత్సంబంధాలు కలిగి ఉండాలో, అవి ఒక మంచి సమాజానికి ఎంతగా ఉపయోగపడతాయో నేర్పిస్తుంది. ˇంతానవృద్ధితో సంపద సృష్టి? నిజాయితీ, నమ్మకం, బాధ్యత వంటి లక్షణాలు ఉన్న వ్యక్తిత్వం మన సమాజానికి ఇప్పుడు ఎంతైనా అవసరం. బాలికల సంరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు అది మనందరి కర్తవ్యం కావాలి. అది కాకుండా ఆడపిల్లల రక్షణ మరిచి మనలోని మనిషిని చంపి, పసిమొగ్గలను చిదిమే మృగ సంస్కృతికి బీజం వేయడం మానవ జాతికే కళంకం లాంటిది. దేవ భూమిగా పేరుగాంచిన మన నేలపై జరుగుతున్న అకృత్యాలు, పసిబిడ్డలపై పెరుగుతున్న మానభంగాల పర్వానికి సంబంధించిన గణాంకాలు చూస్తుంటే గుండె బరువెక్కుతోంది. ఈ సందర్భంగా ఒలింపియన్, భారత మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మాకు భద్రత, రక్షణ లేదంటూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ దేశంలోని వివిధ రంగాల్లో ఉన్న మహిళల భద్రతపై అనుమానాలను రేకెత్తించడంతోపాటు తీవ్రమైన చర్చకు దారితీసిందని చెప్పాలి. అంటే మహిళలు ఏ స్థాయిలో ఉన్నా అక్కడ వేధింపులకు గురవుతూనే ఉన్నారని అర్థమవుతుంది. ఇక ప్రత్యేకించి చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాల గురించి చెప్పాలంటే పల్లెటూరు సమాజంలో కంటే పాశ్చాత్య పోకడలు కలిగిన పట్టణాల్లోనే ఎక్కువగా ఉండటం ఆలోచించాల్సిన విషయం. మరిన్ని కనుగొనండి ఆన్‌లైన్ వార్తలు ఆంధ్రప్రదేశ్ వార్తలు జ్యోతిష్య సేవలు ాశ్రీంశీ =ఘుం – ఇక కోల్ గ్యాస్‌ఫికేషనే శరణ్యం బాలికల రక్షణ కోసం ఎన్ని కఠిన చట్టాలు ఉన్నా దేశవ్యాప్తంగా చిన్నారులపై జరుగుతున్న నేరాల్లో 69,191 కేసులు (సుమారు 37%)కేవలం పోక్సో పరిధిలో నమోదు అవడం, దేశ రాజధాని ఢిల్లీలోనే మహిళలపై జరిగే నేరాలు అత్యధికం కావడం ఆందోళన కలిగించేదే. జాతీయ నేర నమోదు బ్యూరో 2024 నివేదికలోని గణాంకాలు నమ్మలేకుండా ఉన్నాయి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల తోపాటు దేశంలోని 19 మెట్రోపాలిటన్ నగరాల్లో చిన్నారులపై జరిగిన అకృత్యాలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2023లో దేశవ్యాప్తంగా 1,77,335 కేసులు నమోదవగా, 2024లో ఆ సంఖ్య 1,87,702 కేసులుగా నమోదయ్యాయి. అంటే 5.9% అధికం అన్నమాట. ఇందులో దేశవ్యాప్తంగా నమోదవుతున్న చిన్నారుల అపహరణ కేసులు 75,108 అంటే 40 శాతంగా ఉన్నాయి. ఇక బాల కార్మికులు, పదికందులను వదిలించుకునే ఘటనలు కోకొల్లలుగా చూస్తున్నాం. నాడు ఈస్టిండియాలా నేడు నార్తిండియా పాలకులు విషయం ఏంటంటే 2021 నవంబర్‌లో పిల్లలు సరిగా చదవడం లేదని తమిళనాడులోని శివగంగై జిల్లా కారేకుడి ప్రాంతానికి చెందిన రామకృష్ణన్ అనే ఒక జోతిష్యుడి దగ్గరికి తమ 15, 17 సంవత్సరాల వయస్సు కలిగిన ఇద్దరు చిన్నారులను తీసుకెళితే, వారికి దోషం పోగొట్టాలని నమ్మబలికి పిల్లలు ఇద్దరినీ గదిలో బంధించి అత్యాచారం చేసిన ప్రబుద్ధుడిపై కేసు నమోదు కాగా, విచారించిన శివగంగై పోక్సో కోర్టు రూ. రెండు లక్షల జరిమానా తోపాటు 200 సంవత్సరాల జైలుశిక్ష విధించడం సంతోషించదగ్గ పరిణామం. ఈ తీర్పు పసిపిల్లల వైపు ఎవరైనా కన్నెత్తి చూడాలన్నా వెన్నులో వణుకుపుట్టేలా చేసేదే అని చెప్పాలి. మన హిందూ సాంప్రదాయాలు, మతాచారాలు, సంస్కృతి, శాస్త్రాలు గొప్పవే కానీ దేనిపైనా అంధవిశ్వాసం మంచిది కాదని ఈ ఘటన రుజువు చేస్తోంది. 2,103 కేసులు నమోదైనట్టు ఎన్‌సిఆర్‌బి నివేదిక చెబుతుండగా ఇందులో తీవ్రమైన లైంగిక దాడికి గురైన కేసుల్లో 98 శాతం బాలికలు కాగా, మిగతావి మగ పిల్లలపై జరిగిన లైంగిక దాడి కేసులు కావడం విశేషం. బాలికలపై దాడులు, లైంగిక వేధింపులు, ఆన్‌లైన్ ద్వారా అసభ్యకర వేధింపులు లాంటి సంఘటనలు రాష్ట్రంలో నిత్యకృత్యంగా మారాయి. విశేషం ఏంటంటే నమోదు అవుతున్న పోక్సో కేసుల్లో 96.6 శాతం బాధితులకు పరిచయం ఉన్నవారు లేదా బంధువులు, ఇరుగుపొరుగు వారే కావడం గమనార్హం. ఇది సమాజంలోని మానవ సంబంధాలను తీవ్రంగా ప్రభావితం చేసే అంశంగా పరిగణించాలి. మహానగరం హైదరాబాద్‌లో పోక్సో, బాలల అపహరణ కేసులు నిత్యం నమోదవుంతుండగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సగటున 6 మంది చిన్నారులు అపహరణకు గురవుతున్నారని నివేదికలు చెపుతున్నాయి. వీరిలో బతుకుదెరువు కోసం పొట్టచేతపట్టుకొని పల్లెనుండి పట్టణ బాటపట్టిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలే కిడ్నాప్, అత్యాచారాలకు గురికావడం శోచనీయం. దేశంలో బాల, బాలికలపై నేరాలు పెరుగుతున్నా రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు వ్యవస్థ, షీ టీమ్స్, భరోసా కేంద్రాల అండతో ప్రజలు కొంతవరకు చైతన్యం చెంది, ఎక్కడ, ఎవరి ద్వారా ఇబ్బంది కలిగినా ధైర్యంగా ఫిర్యాదు చేసే స్థితికి చేరడం కాస్త ఉపశమనం కలిగించే విషయం. దీనివల్ల కేసులు గణనీయంగా నమోదవడం కూడా చూస్తుంటాం.

# ఫార్మా రాజధానిగా హైదరాబాద్

## బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎమ్‌డి

**హైదరాబాద్ :**

భారత ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఇండియా ఎమ్‌డి వికాశ్ అగర్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల పరిధి పెరుగుతున్న నేపథ్యంలో బిసిజి తన సేవలను పలు నగరాలకు విస్తరిస్తోందని, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఫార్మా ఉత్పత్తులలో మూడింటిలో ఒక వంతు, ఎగుమతులలో ఐదింటిలో ఒక్క వాటా కలిగి ఉందన్నారు. తెలంగాణ జిఎస్‌డిపిలో తయారీ రంగం 19.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఇది జాతీయ సగటు 17.7 శాతం కంటే ఎక్కువన్నారు.

# నెలఖారు కల్లా దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

సిఎండి రాబర్ట్ జె రవి వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ విస్తరణలో దూకుడుగా వ్యవహరిస్తోంది. వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ అందించడానికి వేగంగా చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుత సెప్టెంబర్ నెలాఖరు కల్లా దేశ వ్యాప్తంగా 4జిని పూర్తిగా అమలు చేసి, తమ వినియోగదారులందరికీ అప్‌గ్రేడ్ చేసిన నెట్‌వర్క్‌ను అందజేయనున్నామని బిఎస్ఎన్ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ రాబర్ట్ జె రవి తెలిపారు. "సెప్టెంబర్ 27న దేశవ్యాప్తంగా 4జి స్వదేశీ సాంకేతికతను ప్రారంభిస్తున్నాము" అని రవి భారత్ డిజిటల్ ఇన్‌ఫ్రా సమ్మిట్ 2025లో వెల్లడించారు. ఆగస్టు 15న ఢిల్లీలో 4జి సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సేవల కోసం ఇప్పటివరకు ఒక లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు, అప్‌గ్రేడ్ చేసింది. తన నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మరింత పెంచి 5జి సేవలను అందించడానికి రూ.47,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. బిఎస్ఎన్ఎల్ 2024 జులై–సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.280 కోట్లు, అక్టోబర్ డిసెంబర్ త్రమైఆసికంలో రూ.280 కోట్ల నికర లాభాలను సాధించింది.

# పని ఎక్కువ.. పైసలు తక్కువ

## పండుగ రోజుల్లో గిగ్ వర్కర్లపై భారం పని గంటల పెంపు

**న్యూఢిల్లీ :**

ఇ-కామర్స్, డెలివరీ వేదికల్లో పని చేసే గిగ్ వర్కర్ల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి. దసరా, దీపావళి పండగల సందర్భంగా ఆన్‌లైన్ విక్రయాలు, సరఫరాలు చాలా పెరిగాయి. ఒకప్పుడు పండుగ రోజుల్లో డెలివరీ వర్కర్లకు తక్కువ గంటల పని, స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశంగా ఉండేవి. కానీ ఇప్పుడు అవి అత్యంత బిజీగా, ఒత్తిడితో కూడిన పరిస్థితులుగా మారాయి. మూడు సంవత్సరాల క్రితం, డెలివరీ వర్కర్లు ఒక రోజులో సుమారు 20 ఆర్డర్లతో రూ.600-800 సంపాదించగలిగేవారు. ఈ ఏడాది చాలామంది 14-15 గంటలు పనిచేసి, దాదాపు రెట్టింపు ఆర్డర్లను పూర్తి చేసినప్పటికీ, దాదాపు అదే మొత్తాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు.దేశంలో 2020-21 నాటికి 77 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని నీతి అయోగ్ వెల్లడించింది. ఇది గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 నాటికి 1.2 కోట్లకు చేరారని అంచనా. 2029-30 నాటికి 2.35 కోట్లకు చేరొచ్చని తెలిపింది.

ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు
ఆర్థిక భద్రత లేకపోవడం ప్రధాన ఆందోళనగా ఉంది.
ప్రావిడెంట్ ఫండ్ వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు లేకపోవడం.
శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్కువ.
రిఫెరల్ బోనసలు, అధిక గంటల వేతనాల్లో అసమానతలు.
పరిమితంగా సెలవులు.

ప్రస్తుత పండుగ సీజన్‌లో వివిధ ప్లాట్‌ఫారమ్‌లు 2.50 లక్షల మంది కంటే ఎక్కువ సీజనల్ వర్కర్లను నియమించుకున్నాయని అంచనా. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 20–25 శాతం ఎక్కువ. కంపెనీలు ఈ పెరుగుదలను సంబరంగా జరుపుకుంటున్నప్పటికీ, వర్కర్లు మాత్రం ఆర్డర్‌కు తగ్గిన చెల్లింపులు లేకపోవడంతో పాటుగా పెరిగిన పని భారాన్ని సతమతవుతోన్నారు. ఉద్యోగ నియామకాలకు కంపెనీలకు సాయం చేసే స్టాఫింగ్ సంస్థల డేటా ప్రకారం.. పండుగ వారాల్లో గిగ్ వర్కర్లు సాధారణ రోజులతో పోలిస్తే 60–80 శాతం ఎక్కువ ఆర్డర్లను డెలివరీ చేస్తారు. మరోవైపు గత సంవత్సరంతో పోలిస్తే ఆర్డర్‌కు చెల్లించే మొత్తం 25 శాతం వరకు తగ్గిందని ఆ రంగంలో పని చేసే వారు గగ్గోలు పెడుతున్నారు. బయట ఉపాధి లేక ఈ రంగంపైన ఆధారపడే గిగ్‌వర్కర్లు పెరగడంతో కంపెనీలు అదను చూసి ఆర్డర్‌కు చెల్లించే రేట్లను మరింత తగ్గించాయి.సాధారణ రోజుల్లో గిగ్ వర్కర్లు 12–18 ఆర్డర్లను కలిగి ఉంటే.. పండుగ సీజన్‌లో ఇది 22–32కు చేరిందని అడెకో ఇండియా డైరెక్టర్, జనరల్ స్టాఫింగ్ హెడ్ దీపేష్ గుప్తా తెలిపారు. క్విక్ కామర్స్‌లో ఆర్డర్‌కు చెల్లించే రేట్లు గణనీయంగా తగ్గాయన్నారు. 2024లో రూ.34 నుండి రూ.42 వరకు ఉన్న చెల్లింపులు 2025లో రూ.22–30కి తగ్గాయని గుప్తా తెలిపారు. కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు ఒక్కో డెలివరీకి రూ.15–25 మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. పీక్ అవర్స్‌లో రూ.13–15 సర్జ్ బోనస్‌లు అందిస్తున్నాయన్నారు. కానీ భారీ ట్రాఫిక్ కారణంగా వర్కర్లు పూర్తి చేయగల ఆర్డర్ల సంఖ్య తగ్గడంతో ఈ ప్రయోజనాలతో పెద్ద ప్రయోజనం లేదని అంటున్నారు.పని గంటలపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని టీమ్‌లీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణియన్ అనంత నారాయణన్ పేర్కొన్నారు. సాధారణంగా 8–10 గంటలతో పోల్చితే పండుగ సీజన్‌లో షిఫ్ట్‌లు 12–14 గంటలకు పెరిగాయన్నారు. తక్కువ చెల్లింపు, అధిక పని గంటలు గిగ్ వర్కర్లను ఆందోళన గురి చేస్తోన్నాయన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# వరసగా ఐదోరోజూ నష్టాల్లోనే..

**ముంబయి:**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ గరువారం కూడా నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. గురువారం నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. అలాగే సెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది. ప్రారంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో బిఇఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌ల్లో జపాన్ మినహా మిగిలిన మార్కెట్‌లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్‌లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మదుపర్ల సంపదగా భావించే బిఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్–1బీ వీసా రుసుము పెంపు, ట్రంప్ సుంకాలు వంటి ఆందోళనల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలూ ప్రభావం చూపాయి.



# బ్యాంకుల వద్ద దృష్టి మరల్చి చోరీలు.. అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

## 24 గంటల్లోనే ఇద్దరి అరెస్ట్.. రూ.2.20 లక్షల నగదు స్వాధీనం..డీఎస్పీ శివరాం రెడ్డి



**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 23 :**

బ్యాంకుల వద్ద ప్రజల దృష్టి మరల్చి నగదు అపహరిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను నల్లగొండ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోగా, వారిలో ఒకరు మైనర్ బాలుడు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.2.20 లక్షల నగదు, ఒక ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, బ్యాంక్ పాస్‌బుక్‌లు, దృష్టి మరల్చేందుకు ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 19న నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సమీపంలోని యూనియన్ బ్యాంక్ వద్ద తిప్పర్తికి చెందిన రైతు గాదె లింగయ్య రూ.1.50 లక్షలు డ్రా చేసుకొని తన బైక్ ట్యాంక్ కవర్‌లో పెట్టుకున్నాడు. అదే సమయంలో కొందరు వ్యక్తులు మరో బైక్‌ను అడ్డంగా పెట్టి, రైతు దృష్టి మరల్చి నగదుతో పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదుతో నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో సీఐ రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరా దృశ్యాలు, వాహనాల వివరాల ఆధారంగా నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ముఠా సభ్యులు నకిరేకల్‌లో మరో రైతు వద్ద నుంచి రూ.1.40 లక్షలు అపహరించి పారిపోతుండగా వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు.పోలీసుల విచారణలో మహారాష్ట్ర రాష్ట్రం సోలాపూర్‌కు చెందిన కేశవ తేజ దొక్వల (20), ఓ మైనర్ బాలుడు కలిసి బ్యాంకుల వద్ద పెద్ద మొత్తంలో నగదు తీసుకునే వారిని లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. మక్తల్, మరికల్, నల్లగొండ, ఖమ్మం, నకిరేకల్ ప్రాంతాల్లో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పోలీసులు**

బ్యాంకుల వద్ద రద్దీ సమయాల్లో ఈ తరహా ముఠాలు నిఘా పెడతాయని పోలీసులు హెచ్చరించారు. కింద నోట్లు పడేయడం, బైక్‌కు ఆయిల్ కారుతోందని చెప్పడం, బట్టలపై పొడి చల్లడం వంటి పద్ధతులతో దృష్టి మరల్చి నగదు ఎత్తుకెళ్తారని తెలిపారు. నగదు డ్రా చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే వెంట ఎవరినైనా తీసుకెళ్లాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కేసును 24 గంటల్లో ఛేదించిన సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు, సైదాబాబు మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# వ్యవసాయ రైతులెవరు తమ పంట పొలాల్లో కొయ్యలను కాల్చవద్దు..ఎస్సై సైదిరెడ్డి

**నేరేడుచెర్ల మండలం యొక్క వ్యవసాయ దారులకు నేరేడుచెర్ల పోలీస్ వారి విజ్ఞప్తి**

**పంట పొలాల్లో విద్యుత్ మోటర్లు భద్రపరచుకోగలరు**

**నాణ్యమైన సేంద్రియ ఎరువులను తమ పంట పొలాల్లో తయారు చేసుకోగలరు**

**నేరేడుచర్ల:-మే 23 అన్వేషనేత్రం**



పస్తుతం ఎండాకాలం కావటం వలన ఎవరైనా రైతులు, తమ యొక్క వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ మోటార్ లు ఉంచినట్లైతే, అవి దొంగతనము జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున, ఇట్టి విషయాన్ని గమనించి రైతులు తమ విద్యుత్ మోటార్ లను భద్రపరుచుకోగలరు. అలాగే పొలాల్లో వరి కొయ్యలు, వ్యవసాయ వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల భూసారం తగ్గిపోవడమే కాకుండా, విద్యుత్ మోటార్లు, గడ్డివాములు దగ్ధమై రైతులకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుంది. వడగాల్పుల కారణంగా మంటలు వేగంగా వ్యాపించే ప్రమాదం ఉన్నది, కనుక పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించాలి, ఎవరైనా ఇట్టి నిబందలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

# రైతులు నకిలీ విత్తనాల పై అవగాహన ఉండాలి

## హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు

**హుజూర్నగర్ ప్రతినిధి:-మే 23 అన్వేషనేత్రం**

హుజూర్నగర్ మండల కేంద్రం లోని మాధవరాయినిగూడెం గ్రామం లో "పోలీస్ ప్రజా భరోసా" కార్యక్రమం ద్వారా నకిలీ విత్తనాల పై, ట్రాఫిక్ రూల్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, షీ టీమ్స్ పైన పోలీసు కళాభృందంతో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం




ఏర్పాటు చేయడం జరిగినది జ× చరమంద రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ అధ్వర్యంలో నకిలీ విత్తనాలు, సైబర్ నేరాలపై, సీసీ కెమెరాల ఉపయోగం పై,రోడ్డు నియమ నిబంధనలపై, బాల్య వివాహాల నిర్మూలన పై, గంజాయి మత్తు పదార్థాలపై, షీ టీమ్స్ పై పటిష్టంగా పనిచేస్తున్నమని తెలిపారు.

# హుస్సేన్ కుటుంబానికి చేయూతనందించిన స్నేహితులు



**గరిడేపల్లి :-మే 23 అన్వేషనేత్రం**

పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కుటుంబానికి పదవ తరగతి మిత్రులు సహాయ సహకారాలతో ?30,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా చామకూరి అంజయ్య మాట్లాడుతూ, "మీ కుటుంబానికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా మాకు చెప్పండి.. మేమంతా మీ కుటుంబానికి అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. ఈ సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. ఈ కార్యక్రమంలో చామకూరి అంజయ్య, నందిపాటి శ్రీను, పంగ నాగయ్య, మంగ సైదులు, కానుగు గురుస్వామి, బత్తిని విజయ్, బండి నాగయ్య, మద్దిమడుగు అరవింద్, రణపంగు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# టీ ఓ టీ లకు గౌరవ వేతనం వేంటనే చెల్లించాలి :డిటిఎఫ్



**సూర్యాపేట జిల్లా న్యూస్ మే :23 (అన్వేషనేత్రం):**

డిసెంబర్ 2025 మాసంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ూు లుగా పని చేసిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి పరిపాలనాధికారి ద్వారా వినతిపత్రం సమర్పించారు.ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున జిల్లా వ్యాప్తంగా సుమారు 69 మంది ఉపాధ్యాయులు ట్రైనర్స్ ఆఫ్ ట్రైనీ (టీ ఓ టీ )లుగా పని చేశారు. వీరు గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ లుగా, పోలింగ్ సామాగ్రి పంపిణీ మరియు స్వీకరణ కార్యక్రమం లో కూడా వీరు పాలుపంచుకొని గ్రామ పంచాయితీ ఎన్నికలు సజావుగా జరగడం లో వీరు తోడ్పాటు అందించారు.ఒక్కొక్కరికి 7500 చొప్పున మొత్తం 69 మందికి గాను ఐదు లక్షల పది హేడు వేల ఐదు వందల రూపాయిలు చెల్లించాలి.ఈ కార్యక్రమం లో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి బిక్షం, రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాం సింగ్, జిల్లా కార్యదర్శి పి కోటయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మన్నూరు నాగన్న, సి హెచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహం లభించిన ఘటన స్థలం పరిశీలించిన ఎస్పీ నరసింహ.

**హంతకులను పట్టుకోవడానికి 5 ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేశాం.**

**హంతకులకు త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తాంలి.**

**పిడి యాక్ట్ పెట్టీ జైలుకు పంపిస్తాం, బెయిల్ లభించకుండా చేస్తాం.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ.**

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే :23 (అన్వేషనేత్రం):**

హత్యకు గురైన ఏర్కారం గ్రామానికి చెందిన మధు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు ఎస్పి నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ మృతుని బంధువులతో మాట్లాడినారు. హంతకులను త్వరగా పట్టుకుంటాం కేసును అన్ని కోణాల్లో పటిష్ఠంగా దర్యాప్తు చేసి నిందితులకు కఠిన శిక్షలు పడేలా పోలీసు శాఖ కృషి చేస్తుంది అని బంధువులకు ఎస్పి హామీ ఇచ్చారు. అంతరం మీడియాతో మాట్లాడారు.సూర్యాపేట జిల్లా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి ఏర్కారం గ్రామ శివారులో రోడ్డు పక్కన కల్వర్టు క్రింద గోనె బస్తాలో శవం ఉన్నదన్న సమాచారం పోలీసులు సంఘటన



స్థలానికి చేరుకునే మృతదేహాన్ని బయటికి తీశారు. గోన సంచిలో దొరికిన మృతి దేహం ఎరకారం గ్రామానికి చెందిన చింతలపాటి మధు గా గుర్తించి బంధువులను పిలిపించి నిర్ధారించడం జరిగినది ఎస్పి నరసింహ తెలిపినారు. కాగా చింతలపాటి మధు శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు ఇంట్లో నుండి వెళ్ళాడని ఆచూకీ తెలియడం లేదని సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు అతని భార్య ఫిర్యాదు చేసింది మొదటగా ఈ ఫిర్యాదు పై మిస్సింగ్ కేస్ నమోదు చేసి, హత్య కేసుగా మార్పు చేయడం జరిగింది ఈ కేసును సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నారు డి.ఎస్.పి ప్రసన్నకుమార్ పర్యవేక్షిస్తున్నారు, నిందితులను పట్టుకోవడం కోసం 5 ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేశాం, నిందితులను పట్టుకుని కఠిన శిక్షలు పడేలా త్వరితగతిన దర్యాప్తు చేస్తాం అన్నారు. నిందితులపై పీడి యాక్ట్ పెట్టి బెయిల్ దొరకకుండా జైలులోనే ఉండేలా కృషి చేస్తామని అన్నారు. సంఘటనపై టెక్నికల్ ఆధారాలు సాక్షుల ఆధారాలు బలంగా నమోదు చేస్తామని అన్నారు.చట్టవుల్లంఘున చర్యలకు పాల్పడుతూ భౌతిక దాడులు చేస్తూ హత్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు అమలైతాయని పోలీసు అత్యంత వేగంగా కేసులు దర్యాప్తు చేస్తుందని తెలిపారు. జిల్లా పరిధిలో గతంలో జరిగిన హత్య కేసులలో నిందితులకు శిక్ష పడిన విషయాన్ని గుర్తు చేశారు. కేసు పట్టిష్టంగా దర్యాప్తు చేస్తున్నామని నిందితులను త్వరగా పట్టుకుని వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. అనంతరం మృతదేహం లభించిన సంఘటన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.



# రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం.

**అధిక ధరలను తగ్గించాలి.**

**కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి.**

**నీట్ పరీక్షా పత్రం లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులపై కఠిన శిక్షలు తీసుకోవాలి.**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 23 (అన్వేషనేత్రం):**

:వడ్ల కొనుగోలులో రైతులను నిలువు దోపిడి చేస్తున్న, సర్కార్ పట్టించుకోకుండా చోద్యం చూస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారనిన్నారు. జిల్లావ్యాప్తంగా రైతుల వడ్ల కొనుగోలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారనిన్నారు. ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదనిన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్ల ఎగుమతి చేయక రెండు నెలలుగా మార్కెట్ లోనే పడిగాపులు కాస్తున్నమని, మిల్లర్ల యాజమాన్యం ఒక్క లారీ దిగుమతి కోసం ఆరు రోజుల సమయం తీసుకోవడంతో లారీల కొరత ఏర్పడి వడ్ల కొనుగోలు ఆలస్యం జరుగుతుందని అన్నారు. జిల్లా రైతాంగం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న అధికారులు రాజకీయ నాయకులగా ప్రకటనలు ఇస్తున్నారనిన్నారు. వడ్ల కొనుగోలు జరగకపోవడంతో రైతులు వాతావరణ మార్పులతో బెంబేలెత్తుతున్నారనిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లావ్యాప్తంగా అన్ని వడ్ల కేంద్రాలలో ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. రైస్ మిల్లర్ల యాజమాన్యం వడ్ల కొనుగోలు విషయంలోతీరు మార్చుకోవాలని, లారీల కొరతను లేకుండా చూడాలని,జిల్లా యంత్రాంగం స్పందించి వడ్ల కొనుగోలును వేగవంతంగా చేపట్టాలనిన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.




యుద్ధం నేపథ్యంలో అనేక నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలపై పడుతుంటే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంచడం మూలంగా ప్రజలపై పెనివారం పడుతుందన్నారు. మరోపక్క ధరల భారం నుండి ప్రజానీకం బయట పడాలంటే పొదుపు చర్యలు పాటించాలని మోడీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అమెరికా ఇజ్రాయిల్ పై జరుగుతున్న దాడులను మోడీ ఖండించి ఉంటే ఈ పరిస్థితి దాపరించేది కాదన్నారు. నీట్ పరీక్ష పత్రం లీకేజీ పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లీకేజ్ వల్ల 22 లక్షల మంది విద్యార్థులు, తమకు ఏమాత్రం సంబంధం లేని అనవసరమైన మానసిక ఒత్తిడి కి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణ బాధ్యతను నేషనల్ ట్రేసింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ )కి అప్పగించిన తర్వాత, పరీక్ష పత్రాలు లీక్ కావడం మొదటిసారి కాదన్నారు. ఎన్ టి ఏ ను తక్షణమే రద్దుచేసి, పరీక్షల నిర్వహణను వికేంద్రీకరించాలని, గతంలో మాదిరిగా పరీక్షల నిర్వహణ బాధ్యతను సంబంధిత ప్రభుత్వ సంస్థలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులకు కఠిన శిక్షలు చూడాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, పారేపల్లి శేఖర్ రావు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

# రామాయంపేట మండలం అహక్కన్నపేట గ్రామంలో ఘనంగా పెద్దమ్మ జాతర -- పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారు



**మెదక్ జిల్లా, రామాయంపేట మండలం, అహక్కన్నపేట:**

ఈ రోజు రామాయంపేట మండలంలోని అహక్కన్నపేట గ్రామంలో జరుగుతున్న ప్రసిద్ధ పెద్దమ్మ జాతర మహోత్సవానికి మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ గారు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ జాతరలో ఎమ్మెల్యే గారు పాల్గొని గ్రామాభివృద్ధి, భక్తుల సౌకర్యాల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా డా. మైనంపల్లి రోహిత్ గారు మాట్లాడుతూ, "పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రాంతం సుభిక్షంగా, ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నాను. గ్రామంలోని భక్తులకు, నిర్వాహకులకు అన్ని విధాలా ప్రభుత్వ సహకారం అందిస్తాం" అని తెలిపారుకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన షాపింగ్ ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి. ఎస్ఐ సైదిరెడ్డి

**నేరేడుచర్ల :-మే 23 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ రోడ్లో ఉన్నటువంటి వెంకటేశ్వర బేకరీని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి నేరేడుచర్ల ఎస్ఐ సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం కాల సైదులు, కౌన్సిలర్ శ్రీకాంత్, కో ఆప్షన్ సభ్యులు మొగలాభి, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మాజీ కౌన్సిలర్ నూకల సుగుణ, నాయకులు కట్ట గణేష్ రెడ్డి యారవ శ్రీనివాస్, ధనుంజయ నాయుడు, రాహుల్ నవీన్, నాగార్జున, కాలం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ





**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం,మే 23:**

రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ టౌన్ 28వ డివిజన్ కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందజేసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన



మల్లయ్య యాదవ్ (ఎక్స్ కౌన్సిలర్), జీజీహెచ్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్, ఆర్ఎంఓలు, జల్లెల సత్తయ్య యాదవ్, గంగనబోయిన లోహిత్, దాసరి రాజు, నాజర్, పేరం మల్లేష్, గంగనబోయిన భాగ్యలక్ష్మి, మద్ది పద్మిని, పెద్దగోని సురేష్ గౌడ్, ఉడుత అశోక్, మండలి నాగరాజు, పండుగ నాగరాజు, కడారి లోహిత్ కళ్యాణ్, మద్ది శంకర్, చనగోని వెంకన్న గౌడ్, జరిగే లింగస్వామి, హైదగోని లింగస్వామి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలకత్తాలో జరిగిన ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ స్పెషల్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న బొమ్మపాల గిరిబాబు






ఈనెల 22, 23 తేదీల్లో కలకత్తా నగరంలోని హాలిడే ఇన్ హోటల్లో జరిగిన ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ స్పెషల్ జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుండి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జి.పి. ఫల్గుణ, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు పాల్గొన్నారు. ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ అధ్యక్షులు కళ్యాణ్ చూబే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఫుట్బాల్ క్రీడ అభివృద్ధి కొరకు పలు సమాలోచనలు జరిపి, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పోర్ట్స్ కోడ్ అమలు మరియు వివిధ అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి ప్రఫుల్ కుమార్ మరియు వివిధ రాష్ట్రాల ఫుట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు



**నల్లగొండ,అన్వేషనేత్రం, మే 23 :**

తెలంగాణ రాష్ట్ర మంత్రి జన్మదిన వేడుకలను దివ్యాంగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుమ్మడి మోహన్ రెడ్డి హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఐతగోని శేఖర్ గౌడ్ నాయకత్వంలో, ప్రధాన కార్యదర్శి సందుపట్ల పరమేష్ సమన్వయంతో ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా గుమ్మడి మోహన్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి సేవలను కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మంత్రి గారి కృషి, అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతను నాయకులు ప్రశంసించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం కలగాలని, సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఈ వేడుక ద్వారా సందేశం ఇచ్చారు. దివ్యాంగులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలో ఉమ్మడి జిల్లా నాయకులు, నల్లగొండ మండల సర్పంచులు, దివ్యాంగుల సంఘ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి గారికి శుభాకాంక్షలు తెలిపారు.




## ఆర్ అండ్ బి శాఖ వారి జన్మదిన వేడుకలు



**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 23:**

గౌరవ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి జన్మదిన సందర్భంగా నల్గొండలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ నల్గొండ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అల్పాహారం వితరణతో పాటు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ ఇంజినీర్లు కె. గణేష్ కుమార్ (ఐఙఙఙ), ఎం. నర్సింహారావు (ఐఙఙఙ), సట్టు సైదులు (ూఙఙఙ), ఎం. దినేష్ రెడ్డి (ూఙఙఙ), ఎం.డి. మహమూద్ (ూఙఙఙ) తదితరులు పాల్గొని మంత్రి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శాఖ అధికారులు, సిబ్బంది కలిసి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## అభిమానుల అభిమానంతో ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 23 :**

నల్గొండ పట్టణంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల ఉత్సాహంతో సందడిగా మారింది. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాంప్ కార్యాలయం పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించగా, పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేడుకల్లో ఎమ్మెల్సీ నేనావత్ శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ అమీర్, నల్గొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మడి మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతానికి ఆయన కృషి కొనసాగుతోందని పేర్కొన్నారు. నల్గొండ ప్రాంత అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను



ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. కార్యక్రమం మొత్తం శాంతియుతంగా, ఘనంగా ముగిసింది.

## యాదాద్రి టెంపుల్ సిటీకి కొత్త శోభ

**తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయానికి భూమిపూజ**

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన**

**కంచి పీఠాధిపతి దివ్యసాన్నిధ్యంలో వైభవోత్సవం**

**నల్లగొండ /యాదగిరిగుట్ట, అన్వేషనేత్రం,మే 23:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి శుక్రవారం అత్యంత వైభవంగా భూమిపూజ మహోత్సవం నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.

యాదాద్రి టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా రూ.99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు.

**15 ఎకరాల్లో వేద విద్యా నిలయం**

రూ.43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న వేద పాఠశాలలో సంప్రదాయ ఆశ్రమ గురుకుల విధానంలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్య అందించనున్నారు. ఈ సముదాయంలో హోమాలు, యాగాలు నిర్వహించేందుకు ప్రత్యేక యాగశాలలు, గోశాల, అధ్యయన విభాగాలు ఏర్పాటు చేయనున్నారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం**

వేద పాఠశాలతో పాటు టెంపుల్ సిటీ పరిధిలో భక్తుల అవసరాలకు అనుగుణంగా పలు నిర్మాణాలకు శంకుస్థాపనలు జరిగాయి. రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల



సదనం నిర్మాణం చేపట్టనుండగా, స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం కొండపై రూ.9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం నిర్మించనున్నారు. అదేవిధంగా వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ.1.41 కోట్లతో రక్షణ కానోపీ, రథశాల వైపు వాయవ్య దిశలో ఉన్న మాడవీధులకు అనుసంధానంగా రూ.1.35 కోట్లతో కొత్త మెట్ల నిర్మాణ పనులకు కూడా సీఎం శంకుస్థాపన చేశారు.

**ప్రముఖుల హాజరు**

ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట





# గుజరాత్ టైటాన్స్ నుంచి అత్యధికంగా నలుగురు..

బీసీసీఐ మంగళవారం అఫ్గానిస్తాన్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం 15 మందితో కూడిన టీమిండియాను ప్రకటించింది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని ఈ జట్టు ఎంపికలో ప్రస్తుత ఐపీఎల్ 2026 ప్రదర్శనలు స్పష్టమైన ప్రభావాన్ని చూపించాయి. అయితే ఈ జట్టులో ఐపీఎల్ ఫ్రాంచైజీల వారీగా ఆటగాళ్ల ప్రాతినిధ్యం ఎలా ఉందో చూస్తే పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వన్డే సిరీస్ జట్టులో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ నుంచి అత్యధికంగా నలుగురు ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. భారత జట్టును ముందుండి నడిపించబోయే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడు. గాయం కారణంగా గత వన్డే సిరీస్‌కు దూరమైన ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ తిరిగి జట్టులోకి వచ్చాడు. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, గుజరాత్ తరపున ఇంకా ఐపీఎల్ అరంగేట్రం కూడా చేయని యువ బౌలర్ గుర్నూర్ బ్రార్‌కు తొలిసారి జాతీయ జట్టు నుంచి పిలుపు రావడం గమనార్హం. ఈ సీజన్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ నుంచి ముగ్గురు ఆటగాళ్లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, 2026 టీ20 ప్రపంచకప్, ఆపై ఐపీఎల్‌లో పరుగుల వరద పారించిన ఇషాన్ కిషన్ భారీ పునరాగమనం చేశాడు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి కూడా వన్డే జట్టులో తన స్థానాన్ని కాపాడుకున్నాడు. ఇక హైదరాబాద్ స్పిన్నర్ హర్ష్ దూబే ఈ ఐపీఎల్‌లో 8 వికెట్లతో రాణించడంతో, అతడికి తొలిసారి భారత జట్టులో అవకాశం కల్పించారు. ముంబై ఇండియన్స్ నుంచి సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా ఎంపికైనప్పటికీ, వీరిద్దరి లభ్యత వారి ఫిట్‌నెస్‌పైనే ఆధారపడి ఉంటుంది. రోహిత్ పిక్క కండరాల గాయంతో, పాండ్యా నడుము నొప్పితో బాధపడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఎంపికయ్యారు. పంజాబ్ కింగ్స్ నుంచి ఎడమచేతి వాటం బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు, ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను ఈ సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా నియమించారు.



# ఒకే బెర్త్.. ఐదు జట్లు పోటీ..

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసులో మూడు బెర్త్‌లు కన్ఫార్మ్ అయ్యాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పటికే ప్లేస్ ఫిక్స్ చేసుకోగా.. చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించిన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోపాటు గుజరాత్ టైటాన్స్ కూడా ప్లే ఆఫ్స్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మూడు జట్లు తమ స్థానాలను ఖరారు చేసుకోగా.. మిగిలిన ఒక స్థానం కోసం ఐదు జట్ల మధ్య పోటీ నెలకొంది. ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ అధికారికంగా ప్లే ఆఫ్స్ నుంచి తప్పుకోగా.. పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఒక స్థానం కోసం పోటీ పడుతున్నాయి. ఈ సీజన్‌లో ఫస్టాఫ్‌లో అదరగొట్టిన పంజాబ్ కింగ్స్.. సెకండాఫ్‌లో పూర్తిగా తేలిపోయింది. వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఓటమితో ప్లే ఆఫ్స్ ఆశలు సంక్లిష్టం చేసుకుంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆఖరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ గెలిస్తే.. 15 పాయింట్లకు చేరుకుంటుంది. అదే సమయంలో రాజస్థాన్ రాయల్స్ తమ రెండు మ్యాచ్‌లలో కచ్చితంగా ఒక మ్యాచ్‌లో ఓడిపోవాలి. కేకేఆర్ కూడా ఒక మ్యాచ్‌లో ఓడిపోవాలి. ఒకవేళ కేకేఆర్ రెండు మ్యాచ్‌లు గెలిచినా.. నెట్ రన్ రేట్‌లో పంజాబ్ కంటే వెనుకబడాలి. లక్నో చేతిలో పంజాబ్ ఓడిపోతే.. 13 పాయింట్ల వద్దే ఆగిపోయి.. కేకేఆర్, రాజస్థాన్, ఢిల్లీ, చెన్నై జట్ల ఓటమి కోసం ప్రార్థించాల్సి ఉంటుంది. రాజస్థాన్ రాయల్స్‌కు ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇవాళ లక్నో సూపర్ జెయింట్స్‌తో.. మరొకటి ఆదివారం ముంబై ఇండియన్స్‌తో ఆడనుంది. రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే.. 16 పాయింట్లతో ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా నేరుగా ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుంది. ఒకవేళ రాజస్థాన్ ఒక్క మ్యాచ్‌లో గెలిచి.. ఒకటి ఓడిపోతే.. అప్పుడు 14 పాయింట్లతో ఉంటారు. పంజాబ్ కింగ్స్, కేకేఆర్ జట్లతోపాటు చెన్నై, ఢిల్లీ జట్ల ఓటమి కోసం ఎదురుచూడాల్సి ఉంటుంది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోతే.. టోర్నీ నుంచి ఔట్ అవుతుంది.

# ముంబై ఇండియన్స్ నుండి ఇద్దరు కీలక ఆటగాళ్లు అవుట్..!

ఐపీఎల్ చరిత్రలో ఐదుసార్లు విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టుకు ఈ ఏడాది అస్సలు కలిసిరావడం లేదు. ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించిన ఈ జట్టును గాయాల సమస్యలు నీడలా వెంటాడుతున్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, స్టార్ ఓపెనర్ క్వింటన్ డి కాక్, యువ ఆల్‌రౌండర్ రాజ్ అంగద్ బావా మిగిలిన మ్యాచ్‌లకు పూర్తిగా దూరమయ్యారు. ఈ విషయాన్ని ముంబై ఇండియన్స్ యాజమాన్యం అధికారికంగా ధృవీకరించింది. ప్రతిష్టాత్మకమైన పోరాటంలో ఇలాంటి కీలక సమయంలో ఆటగాళ్లు దూరం కావడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. జట్టులో అత్యంత నమ్మకమైన వికెట్ కీపర్ బ్యాటర్ అయిన క్వింటన్ డి కాక్ ఎడమ మణికట్టు తీవ్రమైన గాయానికి గురైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌కు ముందే అతడు ఈ నొప్పితో బాధపడ్డాడు. వైద్య నిపుణులు పరీక్షించిన తర్వాత అతడికి విశ్రాంతి తప్పనిసరని తేల్చారు. రోహిత్ శర్మ గాయపడిన సమయంలో జట్టులోకి వచ్చి అద్భుతమైన శతకంతో మెరిపించిన డి కాక్, ఇలా అర్ధాంతరంగా టోర్నీ నుంచి తప్పుకోవడం ముంబై బ్యాటింగ్ విభాగానికి పెద్ద మైనస్‌గా మారింది. మరోవైపు యువ ప్రతిభావంతుడు, ఆల్‌రౌండర్ రాజ్ అంగద్ బావా సైతం దురదృష్టవశాత్తూ గాయాల బారిన పడ్డాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అతడి కుడిచేతి బొటనవేలికి తీవ్రమైన గాయమైంది. పరీక్షల్లో అతడికి లిగమెంట్ తెగినట్లు నిర్ధారణ అయింది. దీనివల్ల అతడు ఈ సీజన్‌లో ముంబై తరపున తదుపరి మ్యాచ్‌లు ఆడే అవకాశం కోల్పోయాడు.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA



# చిరుకు కూతురుగా అనస్వర

చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికివరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది. ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్డ్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి– బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.




# డ్రాగన్‌కు 64 మిలియన్ల వ్యూస్

పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు' అంటూ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'డ్రాగన్' తారక్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి అప్‌డేట్‌గా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇప్పుడు రికార్డును కూడా నమోదు చేసింది. 24 గంటల్లో 'డ్రాగన్' గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు టీమ్ తెలిపింది. ఇప్పటివరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని రికార్డులు రావడం ఖాయమంటూ ఫ్యాన్స్ భావిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. 'కె.జి.ఎఫ్' చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్' తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'దిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434